# నిట్టూర్పు

శ్రీ మోతుకూరు వేంకటేశ్వర్లు
[సారస్వత సమితి]

★

[నిజంగా యీ ప్రపంచానికి కళ్ళులేవు.... రూపాయల టిక్కెట్లు తీసుకొని, సంగీతాన్ని వినే యీ పెద్ద మనుష్యులు....ఒక కానీయైనా విదపరు........ లోకం ప్రజలకు నేర్పిన పాఠమా?—]

కంచినుంచి వచ్చిన బండిని దిగి సూటుకేసుతో, బ్రిడ్జిపై పరుగెత్తుతూ, అప్పుడే వచ్చివున్న 'అరక్కోణము' స్టేషనులోని కాట్పాడి బండికి చేరుకున్నా!

యాత్రీకులందరూ తమతమ సామానులతో—మూటలతో పరుగెత్తుకుంటూ, తమ 'సీజన్ టిక్కెట్ల'ను టికెట్ కలక్టరుకు చూపించివచ్చి కూచుంటున్నారు. బండి అక్కడనుంచే బయల్దేరుతుంది కాబోలు, అంతకుముందు ప్యాసింజెర్లెవరా బండిలో లేరు.

ప్లాటుఫారంపై 'చక్రాలు-అరటిపళ్ళు-పాలు' అంటూ అమ్ముతున్నారు. 'అరక్కోణము' స్టేషను పెద్దదే — ఒకవిధమయిన జంక్షను.

పరుగెత్తుకొచ్చిన మాకు శ్రమ తీరే వరకు—అక్కడే వుండి, జనం యెవ్వరూ యెక్కవలేరన్న వుద్దేశంతో — నెమ్మదిగా బండి పరుగు సాగించింది!

రాత్రి యెనిమిదిగంట లవుతుంది. ప్రకృతంతా నిశ్శబ్దంగావుంది. రైలు కిటికీలోనుండి బయటకుచూస్తే—పెనుభూతంలా వున్న చీకటిలో, యెదురుగావచ్చే హోరుగాలిని యీసడిస్తూ—కన్ను పొడుచుకున్నా కనుపడని అస్థితిలో, ముందుకు పరుగెత్తుతుంది బండి.

మా పెట్టెలో, పూర్తిగా జనం యెక్కారు. పైబల్లలనిండా— ట్రంకులు, మూటలు — యితర సామాన్లు నిండుగా వున్నాయి. ఒకదానిమీద ఒకటి సందు లేకుండా!

యింతలో— కక్కసుదొడ్డిలోంచి,— ఒక అంధుడు తలుపును తీసుకొని బయటకు వచ్చాడు. చిరిగిపోయిన అతని చొక్కా— మాసికలతోనిండి, దుమ్మును అంటపెట్టుకొని వున్న ఆపంచ—లోతుకుపోయిన ఆ గుడ్డికళ్ళు! అసహ్యముగ పెరిగిన ఆ గడ్డంతో— అతని వాలకముచూస్తుంటే—హృదయ మెందుకో ఆవేదన పడ్డది.

అతను నిల్చొని చెవిదగ్గరకు చేతిని పోనిచ్చి—'ఆఁ' అని ఆలాపనచేస్తే, ఆ ఆలాపనలోని మాధుర్యమయిన జీవము బండిలోనున్న ప్రతిమనుష్యునీ పరవశమొనరించింది!

ప్రకృతిశక్తి—తన మధురవాయువును పూని అతనికి విసిరింది! ప్రక్కలనున్న చెట్లు ఆ గానానికి ముగ్ధమై బండిలోనికి తొంగి చూస్తూ — రైలుబండిని శపించాయి ఆ వేగానికి—

అతనొక కీర్తన ఆలాపనచేశాడు. ప్రతి హృదయము ఆ గానానికి మంత్రముగ్ధమైన నా గుడిలా పరవశత్వము నొందింది!— ఆ కీర్తన మాధుర్యానికి కేరేజి అంతా నిశ్శబ్దమైపోయింది!...

ప్రతికళ్ళూ అతనివేపే!— ...స్వచ్ఛమైన కంఠంలోని మాధుర్యమూ, హాయియూ...

కంఠానికి, పాటలలోని హాయికి నూరు రెట్లు తక్కువే!—

యితని నెవరయినా పాపం, సినిమాల లోకి తీసుకుంటే బాగుండుననుకున్నాను. కానీ, అతని గానాన్ని—ఆదరించి పోషించే దిక్కేది?—

మెల్లిమెల్లిగ ఒక్కొక్కరిని అడుక్కుంటూ—కాళ్ళ సందులనుండి నడుస్తూ, వస్తున్నాడు పాడుకుంటూ! కానీ,— దయతలచి యెవ్వరూ ఒక్క కానీ విడపలా?— "లేదు పో"— అనేవాళ్ళే కానీ,— యింతసేపటి వరకూ—తమ హృదయాలకు, ఆనందపరవశ మొనర్చిన,—ఆ పాటకునికి—ఆ అంధునికి, అతని పరిస్థితి చూచైనా — ఒక్క దమ్మిడీ విదిల్చిన పుణ్యాత్ముడు లేడు.—

కాసితంసేపుపాటక చేరికి—రూపాయలు రూపాయలు విదిల్చిన పురుషులుగూడా— యెందువలనో, ఒకపైసా అయినా విదిల్చినట్లు కనబడదు?

పాపం!— అతను అలానే, రెండో లైనువేపు తిరుగుకుంటూ—తన జీవితప్రారబ్ధమునుగూర్చి దుఃఖిస్తూ— ఆ భావనను పాటలో, మిళితముచేసి పాడుతూవస్తున్నాడు.

రైలుబండి యిదేమీ తనకు అక్కర లేదన్నట్లు-తొందరగా పరుగెత్తుతుంది! కాళరాత్రి భీభత్సముగా బయట నృత్యంచేస్తుంది-

పాపమతడు నాదగ్గరకు గూడా వచ్చి నాసాడు. నేను బండిలోనున్న జనమం చూసి— జేబులోనికి చేతినిపోనిచ్చి బయటకు తీసా!— ఒకఅణా వచ్చింది అది అతని చేతిలోపెట్టి పొమ్మన్నాను.

ప్రక్కనున్న ఒకతను నావేపు తేరిపార చూశాడు సిగరెట్ పొగ వదులుకుంటూ!— యెవరు అతనికి యేమీ యివ్వాలా?—

అతను మామూలు చోటికిపోయి నిలుచున్నాడు. నేనాతని దుఃఖమయ జీవితాన్ని గూర్చి—ఆ హాయిని కలిగించే — అతని గానాన్నిగురించి, ఒక నిట్టూర్పు పుచ్చా!

[పాడులోకం నుండి]


## చేతిపనుల వర్తక రహస్య బోధిని

సబ్బులు, సెంటులు, పరిమళతైలములు, బాణసంచ, అత్తరు, పన్నీరు, పిప్పరమెంటు, మందులు మొదలగునవి సులభముగా తయారుచేయు పరిశ్రమలు 500 గలవు. ధర 1 రూపాయి, పోస్టుఖర్చులు 5 అణాలు.

### కొక్కోకము

స్త్రీ పురుష రహస్యములు 64 చిత్రపటములతో 302 పేజీలుగల పెద్ద పుస్తకము. ధర రు 1-0-0. పోస్టుఖర్చు రు. 0-5-0 లు. ఇందులో స్త్రీపురుష శృంగార రహస్యములు, శయ్యాగృహ మర్మములు గలవు.

### దాంపత్య మర్మములు

పడకటింటిముచ్చటలు, రతిసంబంధమయిన అనేక మర్మవిషయము లిందు గలవు. 9 పటములతో 102 పేజీలు గల పెద్దపుస్తకము. ధర రు. 0-8-0. పోస్టుఖర్చులు 0-5-0. కొక్కోకము, దాంపత్యమర్మములు ఒకేదఫా తెండుకొనిన పోస్టుఖర్చులతో రు. 1-12-0.

మహారాజ పుస్తకశాల
అరుణాచలమొదలి వీధి, 18 నీటు, మద్రాసు.